శ్రీరస్తు.

శ్రీరామచంద్రాయనమః

రామశతకము.



ఎడిటర్ అండ్ పబ్లిషరు

కోనం చినపుల్లయ్య


రామన్నగూడెం

గోపాలపురం పోష్టు, పోలవరం తాలూకా.

లక్ష్మీనృసింహముద్రాక్షరశాల, రాజమండ్రి.

1932

సర్వస్వామ్య సంకలితము



శ్రీ రస్తు.

శ్రీ రామశతకము.

1 ముందుగ నిను దలచిన పని
అందముగా సఫలమౌను అందుకనే నిను
ఎందరు గొలచెదరయ్య నిను
వందనమిదె మ్రొక్కుచుంటి వో గణనాథా

2 చేయుదు రందరు పండగ
పోయుదు రింద్రాళ్ళునీకు ముందుగ యెప్పుడున్
కాయము కడ పని చూడక
హాయిగ మరిపించుమయ్య ఆశగణేశా.

3 మ్రొక్కితి నిక్కముగా నీ
చక్కని బొజ్జకును గుజ్జ రూపంబునకున్
మ్రొక్కితి గురు పాదములకు
మ్రొక్కితి శ్రీహరి కిప్పుడె మక్కువతోడన్.

4 నరహరి నెప్పుడు మదిలో
మరువక స్మరియించునట్లు మది కెక్కించీ
కరుణతో శ్రీహరి కధలే
ధరణిని బోధించుమయ్య దైవగణేశా.

5 శ్రీరాముని శతకంబని
ఆరాముని నమ్మి ఆత్మకానందముగా
పారాయణ జేయను బహు
కూరిమితో వ్రాసియుంటి గుణబుధ రామా.

6 పుల్లయ జేసిన శతకం
బొల్లులుగా పిల్లలంత బోని బోని చదువన్
పుల్లాసము పుట్టింగును
నల్లని యాస్వామినెపుడు నమ్మటకొరకై.

7 గురు బోధను శ్రీరాముల
కరుణకు నే పాత్రుడైతి ఘనముగనాకున్
మరువకు రామాయని మది
స్మరియించుచు నుండు మనెగ స్వామీరామా.

8 రామ విరామా యనుచును
ప్రేమతో నీనామమెపుడు నాహృదయమున్
వేమరు వేడెద మరినా
తామసములు ద్రుంచు కొరకు దశరథ రామా.

9 నీకృపచే లోకములో
యీకవినే జేయగల్గి తంతియొగానీ
నాకై నే జేయుదమన
వాకైనను రాదు సుమ్మ వసుధలోరామా.

10 ఏ ప్రొద్దును ఎడబాయక
నీపైనే బుద్ధికుదిరి నినుస్మరియించక
యీప్రొద్దు వరములిచ్చి క
నా ప్రొద్దులు గడుపుమయ్య నయముగ రామా.

11 జ్ఞానము లేకను భువిలో
మానవ జన్మంబుయెత్తి మరిమరి భ్రమలన్
పానము చేయుచు తిరిగితి
కానక నీమహిమలిలను కలియుగరామా.

12 దాసులకు దాసుడను నా
దోషములను పారదోలు హేపరమేశా
మోసము చేయుట తగదిక
ఆశతో నిను వేడుచున్న అవనిలో రామా.

13 కలియుగ జనులందరు నిను
వెలయగ రాముండు మనకు దేముండనగా
యిల నిన్నుం విడువకను నే
పలువిధముల వేడుచుంటి భ్రమతో రామా.

14 బాలుడనే నీ మాయల
దోలను నేనెంత వాడ దోషరహిత ఆ
కాలుని పాల్ సేయకనను
నేలుము లోకేశ దాసపోషకరామా.

15 వచ్చితివో రఘురామా
నిశ్చయముగ నీదుగుడికి నిను గొల్చుటకై
రక్షించెదు నారమ్మని
ముచ్చటలాడంగ నగనమురహరి రామా.

16 నమ్మితి నరహరి నినునే
నమ్మితి శ్రీరామచంద్ర నను బ్రోవుసామీ
నమ్మితి నామదిలో నీ
నామము మురరి నమ్మియుంటినయముగ రామా

17 చేసితి వ్యవసాయము విడ
బాసితి పరదైవములను గాంచగయిపుడా
ఆశయు విడనిసన్న
ఆసించితి అవనిలోన హరిశ్రీరామా.

18 గొల్చితి గంగానమ్మల
పల్చితి నసింతవరకు ప్రియముగవాటికి
తెంచితి జీవులనేకము
ఎంచుటకు నలవికాదు ఎన్నో రామా.

19 కోసితి గొరెల మేకల
కోసితి యిటువంటికోళ్ల పందులనెల్ల
చేసితి హింసలనేకము
దోషంబని యెంచనైతి సుంచిగ రామా.

20 కష్టముల కోర్చియైనను
నిష్టతో శ్రీరామునెపుడు నిర్మలమదిచే
సృష్టిని కనుగొనవలెనని
యిష్టమునా కయ్యేమదిని విధిగారామా.

21 కర్మముల ననుభవించుచు
మర్మము లేకుండమదిని మహాభక్తితో భువి
ధర్మము తప్పకనడిచిన
నిర్మల మైనట్టిజీవి నినుగనురామా.

22 అన్నము లేకున్ననుభువి.
జన్మమునకు బాధలేదు జగతిలోవినురా
మన్నను ఆత్మలోనుంచిన
ధన్యుడెపో వాడు నిజముదశరధరామా

23 ఎందరిగితి వో దేవా
వందముగానీకు. మొక్కి వందనమంటిని
సుందరనాయక ననునీ
మందిరమున జేర్చరావెమాధవరామా.

24 రమ్మని వేడితియికనా
కర్మములను ద్రుంచమంటి కలియుగమునసీ
సొమ్మని అంటినిమరినీ
సమ్మతితో నన్నుబ్రోవు సరగునరామా.

25 గోవిందయనుచు నెప్పుడు
భావము నందలచువారి బాధలుయిలలో
లేవనగ భువినినేవిని
నీవే దిక్కనుచుయుంటి నిజముగ రామా.

26 రామా రామా రఘుకుల
సోమా శ్రీరామా రామా వోగుణధామ
ఏమని వేడినగానీ
కోమలరూపంబె జూపవేమిర రామా.

27 సరసము గాదికనరహరి
వరుసగ ప్రహ్లాదరీతి వైకుంఠముని
సరసన్ నన్నుంగ్ గురువును
మరువక దరిశేర్చువేగమాధవ రామా.

28 హాయిగి మానవ జన్మంబెత్తి
మాయను ఖండించలేక నినుగనలేకా
కాయమె శాశ్వతమనిభువి
న్యాయంబులె వదలిబ్రతుక నేర్చితిరామా.

29 భద్రగిరి శిఖరమందున
భద్రముగా వెలసి రామభద్రుడనంచున్
నిద్రలో దమ్మక్కకునీవు
కుద్దునకనబడితివటగ ముద్దులరామా.

30 ఎందెందు యెడవిన్నను
అందముగా నిన్నె ప్రజలు హరిహరియనుచున్
సందేహ మెందు లేకను
పొందుగ నినెనమ్ముకుండె అందరు రామా.

31 నీదాస దాసులకయిల
నేదాసుండనుచు మిమ్ముదలచుచునుంటిన్
నాదోష మెల్ల ద్రుంచిక
నీదాసుని జేయవేల నిజముగ రామా.

32 హరామా హరేరామా
వోరామా నన్ను బ్రోవు మోరఘురామా
శ్రీరామ నిన్నే మదినే
పారాయణ జేయుచుంటి భక్తితో రామా.

33 శ్రీరంగ రంగరంగా
హారంగాయనుచు నిన్ను ఆత్మలో నెపుడున్
కోరంగ ధరణి నిన్నులు
దూరంగా నుంచనేల మంచిగ రామా.

34 ఎత్తితి నావిధి జన్మము
సత్తుగ నీనామ స్మరణ సర్వవేళలన్
ముక్తికి ప్రార్థించెదనని
భ్రాంతితో నినువేడుచున్న బాగుగ రామా.

35 కలియుగ మంతయు కల్లని
పలుతెరంగుల ముక్తికొరకు బాధలుపడువా
రిల నెందరెందరో తప
ముల జేయుచు నుండె వేలతపసుల రామా.

36 నినునమ్మి నీచవృత్తుల
మనకికనవి కూడననుచు మదిలోనుంచీ
కొని గొన్ని మానిగాహా
యని నిన్నే దలచుచుంటి అవనిలో రామా.

37 ఈరామ భక్తి చేతను
కారాడిన మనుజులెల్ల కలియుగమున శ్రీ
నారాయణ పదవి కనుగొన
వేరే మరియడ్డు లేదనగా రామా.

38 హరియని ప్రహ్లాదుడప్పుడు
నరహరినే నమ్మికొనగ నాతని తండ్రా
హరిశబ్దం విడువమనియా
ధరనెన్నో బాధలెట్టి తన్నగ రామా.

39 దండించిన తండ్రికిమరి
మొండియునై హరినెనమ్మి మోక్షముచేరన్
ఖండింపులు కశ్యపు నిల
చెడిన నరమృగముకావె చెప్పుము రామా.

40 భక్తుని బాధలనోర్వక
ఉక్కుది స్తంభంబు నందు ఉద్భవమైనీ
చక్కనిగోళ్లతో రాక్షస
డొక్కలు చీరంగలేః గ్రక్కునరామా.

41 స్థిరముగ శివునకుపూజలు
మరువక నిలజేసి నట్టిమార్కండేయుం
డరయగ యమకింకరులను
తరమెనుగా భయములేక దశరధరామా.

42 పాశము వేసిక నినునే
వాసిగపట్టెదను చూడుమనిఆ యముడున్
రోషముతో వచ్చిపోరెను
దాసుని చేపట్టలేక తరలెను రామా.

43 కలిమాయ కానలేకను
యిలసౌఖ్యముజూచి విర్రవీగితిగదనా
కలలెన్నొ బాధలిప్పుడు
దలపక రక్షింప నెవరుధన్యులు రామా.

44 అష్టయిశ్వర్యముగలడని
సృష్టినినిన్ మరచి చాలసుఖపడుచుంటిన్
కష్టములొందవెను యిప్పుడు
నష్టం బౌనేమొ పాహినమ్మితిరామా.

45 తప్పక రామాయికనీ
కెప్పుడు నే సేవకుండ నెయ్యెడ నైనన్
ముప్పాలు నేనిక జేసిన
తప్పుల కన్నిటికి నీవేతండ్రివి రామా.

46 ఈశ్వర సెలవైనప్పుడు
ఆశను విడువంగలేక అయ్యోబాబో
మోసము శాయకునన్నని
వాసిగ భువినేడ్పుటెల్ల వట్టిది రామా.

47 భక్తికి ముక్తికినీవే
శక్తికి నాక్షేమమునకు శంకరనీవే
మ్రొక్కితి చక్కగయికనా
వాక్కుని మాత్రంబు గావుమోరఘురామా.

48 వెళ్ళెద పట్నము యిపుడె
మళ్లీవచ్చెదనో లేదో మాధవకృష్ణా
యెల్లప్పుడు నీ సేవయె
చల్లగ సంప్రాప్తి చేయు సద్గుణ రామా.

49 అయ్యా గురువర్యా మిము
వెయ్యారుగ నమ్మియిపుడె వెళ్లుచునున్నా
పొయ్యినప్రాణము ! బొందిని
చయ్యన పడగలదో లేదో సెలవిదెలయ్యా.

50 తనువులు శాశ్వత మనిభువి
ననుకొని తిరిగేటి ప్రజలు తప్పకనరకం
కనుగొని కాలుని బాధల
మనుచుంటరయె నిజము నిజము మాగురువర్యా.

51 కయ్యము రామయ్యకునా
కియ్యెడనే విడగలేదు యికముందైనన్
నెయ్యేళ్లు యెన్ని జన్మము
లయ్యిన ఆరామభక్తు డయ్యెదనయ్యా.

52 వినలేవా సఖిరాముని
గనలేనే చెప్పబోవునది యికవినవే
మనవే గృహమందున నీవు
తనువుతోనె వెళ్లుచున్న తండ్రిని జూడన్

53 ఎన్నాళ్ళకైన చావే
వున్నది నరజన్మమునకు తిన్నగవినవే
కొన్నాళ్ళ తనువు నిలియని
మన్ననతో రామభక్తి మరువకె చెలియా.

54 సతిగానిను చేకొంటిని
పతిగానే బరగుచుంటి బాగుగయిలలో
గతులెట్లుగలవా మనకిక
మతిచెడి నే పోవుచున్న సతియిటువినవే.

55 సతిపతుల సౌఖ్యమిలలో
హితవుగ జరిగేటి పంతువిధిగా వుంటే
సతివేగ ఖర్మ దొలగిక
పతిగానే వత్తు సుమ్మి భార్యావినవే.

56 పుట్టే టప్పుడె ఒకరై
పుట్టెనుగద జీవితోటి మట్టిది బామా
గిట్టేది చూచియుంటివ
మెట్టెట్టుల వెళ్ళిపోనో యేమెలలామా.

57 మనకిట్లు మధ్యనొక జత
పన్నగశయనుండుగూర్చె బ్రతుకుండనుచున్
కనుగొని చూడగకల్లది
అనుకొనినాజతకు నీవు అడలక చెలియా.

58 నను గన్న తల్లి విడచెను
నిను నేపోషించుమాట నిజమనుకోకే
కొ ౹ కొన్ని దినములేమన
అనుపొందిక నమ్మ చెలియ అంతామాయే.

59 వచ్చెదవా నాతోటిక
కచ్చికి ఆకాలయముడుకరములు బట్టీ
యిచ్చతో యీడ్చుకుపోగా
నిచ్చయముగ నన్నునమ్మి నిజముగనీవున్.

60 ఒకటరిగెను యమపురికే
ప్రకటముగా రెండవదియు పరులనటించె
యికమూడ్దో భార్య విప్పుడు
సుకపడుదున ఖర్మ దొలగి నిజముగనీతో

61 నీకోర్కె దీర్చ రాముడు
ప్రాకటముగ భువిలోనాకు ప్రాణంబిస్తే
నీకొరకు తిరిగి వచ్చెద
ఆకరునే చెప్పబోవు నదియే చెలియా.

62 మట్టిబొమ్మను భువిలో నుట్టికే విడచియా
గిట్టిజీవుడెట్లో కానబడక
అట్టె పోవ పసుగు రట్టె చూచునుగాని
యెట్లు పోవునో యెవ్వ డెరుగలేడు.

63 ఎందుకు నాకీ జన్మము
సుందరమా నీదురూపు చూడని జన్మం
పందికి గలదే జన్మము
అందైనా పుట్టనైతి హరిశ్రీరామా.

64 నిలువదు మనసొక నిమిషము
తలువదు నీ నామస్మరణ తనహృదయములో
పిలువదు రామాయని నిను
కలనైనను జన్మమెళ్ళెకడరోజయినన్.

65 కరిమకరిచేత జిక్కియు
హరియని మరివేడ నిన్ను అపుడాకరినిన్
స్థిరముగ రక్షించియు నీ
పురమున జేర్చితివిగాదె హరి శ్రీరామా.

66 మృగమై పుట్టిన గజమే
పగతుని సాధించినట్లు బాగుగయిలలో
తగుమాత్ర భక్తిచే నీ
నగరంబున చేరెగాదె నయముగ రామా.

67 కృష్ణావతారమై భువి
నిష్టముతో జన్మమెత్తి విధిగామామన్
నష్టంబుచేసి నయముగ
సృష్టిని పాలించునట్టి శూరుడ రామా.

68 పూతకినిను జంపుటకై
ప్రీతితో మరిపిల్చి పాలు ప్రియమునయివ్వన్
ఘాతుక వేషము కనుగొని
పాతకి నిలజంపినట్టి ప్రభుడవు రామా.

69 దొంగవు నీవే స్త్రీలను
భంగముగావించినట్టి ప్రభుడవు నీవే
మింగిను నీవే మీగడి
అంగయితే పాలుపెరుగు అన్నియ గామా

70 కట్టిన చీరెలు రవికెలు
గట్టున బడవైచి గొల్ల బొట్టెలుస్నానం
కట్టడిగ చేయకొలసులో
గిట్టక పోయెనుగ నీకు కృష్ణారామా.

71 చేపట్టి చీరెలన్నియు
ఆపట్టున పొన్నయెక్కి ఆనందముగా
రూపెట్టి కొమ్మలకుపై
కాపట్టినవాడె వండు కలియుగ రామా.

72 స్నానంబు చేసి చేడెలు
గానంబున వచ్చి కట్టు బట్టలు చూడన్
లేనందు చేత కృష్ణలు
మానంబులు చేతమూసి మాధవదాసూ.

73 ఇదియేమి వింతవో చెలి
పదిలంబుగ చీరెలన్ని పరుడెవండో యిక
పదపడి యెత్తుక పోయెను
ముదమున మనకింక బ్రతుకు లేదన రామా.

74 ఆపొన్నపైని కూర్చుని
రూపంబుల నెంచి చూచి మాధిగనీవా
గోపికల గోలవినుచును
నాపనెయని నవ్వుకొనుచు నయముగ రామా.

75 పిల్లనగ్రోలూకటుచ్చ్వక
మెల్లనగా పాటపాడ మేదినిస్త్రీలా
నల్లని వాడే వాడని
వల్లంతయు చంపి కడకు వచ్చెనురామా.

76 బుద్ధొచ్చె మాకుయిప్పుడు
బద్ధులమై యిటకు మాన భంగముకాగ
వద్దకు వచ్చియు కృష్ణా
ముద్దుగ మాచీరెలివ్వ మనగారామా

77 చెయ్యెత్తి దణ్ణ మెట్టిన
కయ్యము విూతోటి మాని కపటములేక
యియ్యెడ యిచ్చెదచీరెలు
బయ్యము లేదనెను కృష్ణు డయ్యారామా

78 మాధవ నీకిదె దణ్ణము
వాదము మాతోటి నీకు వద్దుగస్వామీ
నీదయ మామీాుంచియు
కాకనకను చీరెలివ్వ ఘనముగరామా.

79 అనివేడ గొల్లభామలు
వినయాంబుగా భక్తితోటి ఘనముగకృష్ణా
ని... కిటుల జేసితి
వ... ... ణ్ణ మొప్పదనెగా రామా.

80 ఈలాటి వింతలెల్లను
చాలగ మీయందెగల్గె వేలకొలదిగా
మాలాటి మనుజులకుభువి
నేలాదుర్బుద్ధిపోను నేవిధిరామా.

81 తప్పులు గలవని నన్నిక
తిప్పలు పెట్టినను యింకదిక్కెవ్వరునీ
చెప్పున కొట్టిన పడుటకు
వొప్పుకునే నున్నతండ్రి వోరఘురామా.

82 నేరము చేసినబిడ్డల
దూరముగా తోలినట్టి దుర్మార్గుండే
వూరున వెదకిన కానడు
కూరిమితో కన్నతండ్రి గుణమిదిరామా.

83 కొట్టిన తిట్టిన విడువక
గట్టిగ తలిదండ్రికాళ్లె పట్టుకయేడ్చున్
వట్టోళ్ళ అండ్జచేరున
సృష్టిని యెందయిన బాగచూడుమురామా.

84 అయ్యా రమ్మని పిలిచియు
నెయ్యన్నముపెట్టి చాలనేర్పున పెంచీ
బాగ్యము చెప్పికజ్ఞానము
నియ్యెడ బోధించుతండ్రినిజముగ రామా.

85 కోపంబుచేత గయునిక
రూపడగించెదనటంచు యాధిగప్రతిన్
ఆపట్టుబూని కృష్ణుదు
చేపట్టి తమార్పణంబు చేసెగ రామా.

86 దున్నవుతారము నీవయి
తన్నలుబడి దానుచేత తిన్నగ వెళ్ళి
వెన్నునుజూపి కపీరుతో
తన్నను యిటు చూడుమనుట తగునా రామా.

87 నినుకాదు సుమ్మి రామా
పనిబూనిక పంపి ందు కనుభవమునా దె
మనసున కోపమునుంచక
ఘనముగ మమ్మేలుస్వామి కరుణతో రామా.

88 అయ్యా యెరుగని వారికి
యియ్యెడ నీదర్శనంబు యీలాయిస్తే
దెయ్యము దేవరో యనుకొని
బయ్యముచే కొట్టనేమొ భక్తుదు రామా.

89 మాతల్లి సీతవడవికి
ఏతప్పును బట్టివిడచి యెడబాసితివో
ఆతల్లి బాధపడని
ఖ్యాతిగపడి కీర్తిగాంచె గాదెవో --మా.

90 చండాలు డన్న మాటకు
వుండుటయిగ తగదటంచు వుచితార్ధముగా
నిండైన గర్భిణుండగ
అండెవ్వరు లేక అడవికంపిన రామా.

91 మునిపత్నుల జూచెదనని
వెనకెప్పుడో అన్న మాట వున్నదివంకా
కనకిప్పుడు ఆవంకను
వనితను విడి రమ్మలక్ష్మణా యన రామా.

92 నీ కెట్లు ప్రాణ [illegible] ప్పెను
యీకట్టడి కార్యమునకు విధిగా సీతను
వంకెట్టి అడవికంపను
వంకను జూచితివ యేమి రాఘు[illegible] మా.

93 యిష్టము లేకను లక్ష్మణ
కష్టముతో సీత నపుడు కానకు పంపి
దుష్టుడనై యీ కార్యము
నిష్టతో చేజేయవలసె నిజముగ రామా.

94 అనియేడ్చి అడవినుంచిన
ఘనవార్తను అన్న [illegible] వినుపించన్
అని దుఃఖపడుచు రాముతో
వినుపించెను యిట్టివార్త విధిగా రామా.

95 వనవాసము జేయుచునిక
కనె కుశలవ పుత్రకులనుగా వనమందున్
మునియాశ్రమ మందుంచిన
ఘనముగ తా పెంచి విద్యగరపెను రామా.

96 విద్యను నేర్చిన బాలురు
యుద్ధమునకు సిద్ధపడిరి మధ్యనుమీతో
సాధ్యముగాకను గెలచుట
చోద్యముగా వంశముకిగి భ్రమసిన రామా.

97 పుత్రులటంచు నుదెలసిన
మాత్రంబున దుఃఖ మొంది మాధవరామా
ధాత్రిని సీతను దోడ్కొని
ఖ్యాతిగ కుశలవులతోడ క్షేమము రామా.

98 శాపంబు చేత వనితకు
రూపంబును మారి రాయి రూఢిగ అయినా
పాపంబు బాసి పోయెను
నీపాదము దగిలినంత నిజముగ రామా.

99 దశరధ రామా [illegible]పై
వసుధలో నాఆజ్ఞ రాముడొసగిన రీతిగ
కసి తీర కం[illegible]ము
ర[illegible]యు నీకు [illegible]వ్వ్రాసితి రామా.

100 కరుణతో యీశతకంబును
మరువక నిల భక్తవరులు మానక యెపుడు౯
స్మరియించుచున్న రాముడు
వరమిచ్చియు బ్రోచుగాక వసుధలో రామా.

101 భద్రాద్రి రామ నీపై
ముద్దుగ పద్యములు వ్రాసి కొద్దిలో శతకం
ముద్రించి మూట గట్టియు
శ్రద్ధతో నీచేతికిస్తి చేకొను రామా.

102 నూటవక పద్యముల్ మూటయిదుగో రామా
కోటలోపల నున్న పాటకులకు
నోట్లలో గాలుగుచును సూటిగా వ్రాసిన
మాటలే ముత్యాల మూటయిదుగో
పాటితప్పక యిది పాడుచుండిన వేళ
పాపముల్ దరిరావు భద్రమూర్తి
వరకథ్యానమును లేక బాగుగా వినినంత
ఘనమైన బాధలు కడకు దొలగు

గీ॥ అందుకుని విప్పిచూడు వోసుందరాంగ
నింద నాపై వేయక ముందు ముందు
అందముగ వున్న నాకివే అర్పితంబు
పొందుగా నిన్ను వేడు జనులందరకును

సంపూర్ణము.

1 చుట్టుకీ ర్తన

1 వచ్చెదరా నాతోటికి మచ్చటొకటిమీతోగల దొచ్చెదరా నాతోటికి

నిశ్చయముగ మీాపనియది । యిచ్చలేదు కొల్చెదమవ చ్చె

2 సుంరరాంగి కొరకదుగొ ॥ చూడు యెంత మందదు గొ । ముందువిల్లు యెక్కుబెట్టిముక్కలు శేయుట మీాపనివ।

3 విల్లు విరచి నట్టి వాని అల్లుడనుచు పురిచాటె కల్లగాదువినుమా నాకు చల్లని పల్కులుమీారిపుడు॥వ॥

4 జనకుడనగ పేరెల్లను । జగతియందు తనపిల్లను వి ల్లు విరచినట్టి వానికిచ్చి పెండ్లి చేసెద నని ॥వ॥

5 అని చెప్పిన మునితోడను ॥ అరిగె రామలక్ష్మణు లును ఘనముగ యిల్లెక్కుబెట్టి । లాగివిరచె రఘురాముడు।వ

6 ముందు వచ్చి కూర్చునె వా । రందరెల్లి నతివేగా నింద వచ్చె పందులమని । అందరిట్లు అనుకొనుచును ॥వ॥

7 రామలక్ష్మణుల బట్టి । రాసిరాసి నలుగెట్టి । పో సెనీళ్లుతల యంటి । జేసె పెండ్లి కొడుకులనగ ॥వ॥

8 సీతకు శ్రీరామునకు ఖ్యాతిపెండ్లిగాంచెను । మాత కు రామునిపై మల్లెపూల వర్షమప్పుడు । వచ్చెదరా